## బడుగు బలహీన వర్గాల వెలుగు రేఖ...

# బాబాసాహెబ్ అంబేద్కర్!



ఈ దేశంలో ప్రజాస్వామిక విప్లవానికి సిద్ధాంత ఆచరణ బీజాలు నాటి మొక్కల్ని పెంచిన తత్వవేత్త ఆచరణ కర్త భారతదేశం ఆర్థిక అభివృద్ధికి ఆర్థిక నమూనా సిద్ధాంతాన్ని అందించిన ఆర్థిక వేత్త. ఈ దేశంలో అసమానతలకు మూలమైన నిచ్చెనమెట్ల కుల వ్యవస్థను దాన్ని నిర్మించిన బ్రాహ్మణిజాన్ని (మానువాదం) నిర్మూలనకు సామాజిక సమానత్వంకై ఉద్యమించిన సామాజిక ఉద్యమనేత బి.ఆర్.అంబేద్కర్. ప్రపంచ దేశాలు అంబేద్కర్ ను సింబల్ ఆఫ్ నాలెడ్జ్ అభివర్ణిస్తుంటే మనదేశంలో ఆదిపత్య కులం బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యాలతోపాటు శుద్ర కులం నుండి ఎదిగిన ఓ.సి. కులాల నాయకులు, పాలకులు దేశానికి గొప్ప నాయకునిగా కాక ఒక ఎస్సీ కుల నాయకుడిగానే చూస్తుండ్లు. ఈ దేశంలో సామర్థ్యాన్ని బట్టి గౌరవం కాకుండా కులాన్ని బట్టి గౌరవించే హీనమైన పరిస్థితి మనదేశంలో వుంది. అంబేద్కర్ ఒక దళితుల కోసమే కాదు ఈ దేశ ప్రజలందరిని దృష్టిలో వుంచుకొని రాజ్యాంగాన్ని రచించారు. రాజ్యాంగాన్ని చదివితే అంబేద్కర్ ఎంత గొప్పవాడో తెలుస్తుంది. 1945 వరకు దాదాపు 40 డిగ్రీల వరకు ఉన్నత విద్యను అభ్యచించినవాడు అంబేద్కర్ ఒక్కడే. అంబేద్కర్ "లా" తో పాటు పొలిటికల్ సైన్స్, సోషలజీ, ఎకనామిక్స్ డాక్టర్ ఆఫ్ సైన్స్ 8 సంవ కోర్సు్ని రెండున్నరలలో పూర్తి చేసిన మొదటి వ్యక్తి అంబేద్కర్. మన దేశంలో డాక్టర్ ఆఫ్ సైన్సున్ని చదివింది ఇద్దరు మాత్రమే ఒకరు అంబేద్కర్, రెండవవారు కే. ఆర్. నారాయణ (మాజీ రాష్ట్రపతి) ఇద్దరు దళిత వర్గం నుండి చదినవారు. అంబేద్కర్ను ప్రపంచ మేధావిగా ఇతర దేశాలు గుర్తిస్తుంటే మన దేశంలో మాత్రం క్రిందిస్థాయి కులం వాడిగానే చూస్తున్న సంఘటనలు అంబేద్కర్కు గొప్పపేరు రావడం, అధిపత్య కులాలకు ఇష్టం లేక పోవడం. కుల వివక్ష పోలేదనడానికి ఒక ఉదా: మన కరెన్సీ రూపాయి నోట్ల పై అంబేద్కర్ ఫోటోను కాకుండా గాంధీని మాత్రమే వేస్తారు. కారణం గాంధీ అగ్రకులం వ్యక్తికావడమే ఇద్దరిలో అర్హత ఎవ్వరికి వుందో ఒక్కసారి ఆలోచించండి.

**రిజర్వు బ్యాంకు నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర!**

మొదట నోటుకు రూపాయి అని పేరు పెట్టింది ముస్లీం చక్రవర్తి షేర్షా 1540-45 లో. 1915: అంబేద్కర్ అసైన్మెంట్ ఇండియా కామర్స్ అనే సిద్ధాంత గ్రంధాన్ని రచించాడు. 1916: నేషనల్ డివైడింగ్ ఆఫ్ ఇండియా ఏ హిస్టరిక్ అండ్ అనేటిటికల్ స్టడిలో పి.హెచ్.డి. . 1920: అండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్. 1923 ప్రాబ్లమ్ ఆఫ్ రూపీస్ ఇట్స్ ఒరిజిన్స్ అండ్ సోల్యూషన్స్.ది ప్రాబ్లమ్ ఆఫ్ రూపీస్ ఇట్స్ ఒరిజిన్స్ అండ్ సోల్యూషన్స్ ప్రతి పాదనల ఆధారంగా 1935 లో రిజర్వు బ్యాంక్ (ఆర్బిఐ) ఏర్పడింది. బ్రిటిష్ వారు హిల్పన్యాగ్ కమీషన్ నియమించుకొని వారు ఇచ్చిన రిపోర్టు ప్రకారం రిజర్వు బ్యాంక్ను ఏర్పడినది. దీనికి కారణమైన వారు అంబేద్కర్. ఇప్పుడు నోట్లపై ఎవరి ఫోటో వుండాలో మీరే ఆలోచించండి. దక్షిణ ఆసియాలోనే ఆర్థశాస్త్రంలో మొదటి వ్యక్తి అంబేద్కర్, అంబేద్కర్ సిద్దాంతంతోనే వివిధ దేశాలు రిజర్వు బ్యాంకులను ఏర్పర్చుకున్నాయి. ఇప్పుడు సడుస్తున్న స్టాక్ ఎక్సేంజ్ మార్కెట్లు అంబేద్కర్ సిద్దాంత సూత్రాలే. అమెరికాలో కొలంబియా యూనివర్సిటీ స్థాపించి 300ల సంవత్సరాలు నిండిన సందర్భంగా అమెరికా ప్రెసిడెంట్ ఓబామా యూనివర్సిటిలో చదివిన 60 మందిలో ఎవరు ఎక్కడా ఏమి చేశారని సర్వే చేసినపుడు బడుగు, బలహీన వర్గాల కోసం సమాజ అభివృద్ధి కోసం పాటు పడింది ఒక అంబేద్కర్ మాత్రమే అనితేల్చారు.అంబేద్కర్ ఈ దేశ కార్మిక వర్గాల కోసం బ్రిటిష్ కాలంలోనే చికాగో ఉద్యమంతో ప్రపంచ దేశాలు 8 గంll పనిదినం అమలు చేస్తే ఇండియాలో మాత్రము 12 నుండి 14 గంllల వరకు పని చేపించే పద్ధతి అమలులో వుంటే అంబేద్కర్ దానికి వ్యతిరేకంగా పోరాడి 8 గంllల పనిదినం అమలు అయ్యేటట్లు చేసిన వ్యక్తి. బ్రిటిష్ కాలంలో అనేక కార్మిక చట్టాలను రూపొందించి స్వాతంత్ర్యనంతరం రాజ్యాంగంలో పొందుపరిచారు. ఆర్టికల్ 39 లో కార్మికులకు యాజమాన్యపు హక్కు కావాలని, స్త్రీ, పురుషులకు సమాస వేతనాలు ఇవ్వాలని అలాగే ఉచిత బీమా, ఉచిత విద్య సౌకర్యం యాజమాన్యాలే కార్మికుల పిల్లలకు ఉచిత పాఠశాలలు ఏర్పాట్లు చేయాలని చెప్పడం జరిగింది. ఆర్టికల్ 39 (ఎ) లో ప్రతి కార్మికునికి ఉచిత న్యాయం అందేలా రూపొందిచారు. ఆర్టికల్ 41 లో ప్రతి పౌరునికి పని చేసే హక్కు, విద్యార్థికి విద్యాహక్కు, నిరుద్యోగికి ఉద్యోగ హక్కు కల్పించాలని చెప్పారు. ఆర్టికల్ 42 ప్రకారం రాజ్యాంగం కార్మికునికి భద్రత, కనీస వసతులు, మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని చెప్పారు. ఆర్టికల్ 43 ప్రకారం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని కార్మికుల జీవితం సంతోషంగా గడపడానికి ారంతో ఒక రోజు సెలవు ఇవ్వాలని సూచించాడు మరియు1) మైన్ మెటర్నిటి బెనిఫిట్ యాక్టు,2) ఉమెన్ లేబర్ వెల్ఫేర్ ఫండ్, ఉమెన్ అండ్ చైల్డ్ లేబర్ ప్రొటెక్షన్ యాక్టు, 3) మెటర్నిటి బెనిఫిట్ ఫర్ ఉమెన్ లేబర్ యాక్టు, 4) కోల్మైన్స్, ఇండియన్ ప్యాక్టరీ యాక్టు, నేషన్ ఎంప్లాయ్మెంట్ ఏజెన్సీ, ఎంప్లాయ్మెంట్ ఇన్సూరెన్స్ పాలసీ యాక్టు, డిఏ అలవెన్స్ టు వర్కర్స్ లీవ్ బెనిఫిట్స్ పీస్ వర్కర్స్, పే రివిజన్ స్కేల్ ఫర్ ఎంప్లాయిస్, కోల్ అండ్ మైకా ప్రావిడెంట్ యాక్టు, హెల్త్ ఇన్సూరెన్స్ మొదలగు చట్టాలను రూపొందించారు. కాని నేడు పాలకులు రాజ్యాంగ సవరణల పేరుతో కార్మిక చట్టాలను ఒక్కొక్కటిగా తీసివేస్తూ కార్మికుల బతుకులను ఆగం చేస్తు పారిశ్రామిక వేత్తలకు వంత పాడుతున్నారు. హిందుత్వ సంస్థలైనా బిజెపి, ఆర్.ఎస్.ఎస్ బజరంగ్ దళ్ మొదలగు సంస్థలు అంబేద్కర్ను హిందూ వాదిగా చూపే ప్రయత్నం చేస్తున్నాయి. అందులో భాగంగానే అంబేద్కర్ జన్మదినాన్ని ఏప్రిల్ 14 ఘనంగా నిర్వహించాలన్న పేరుతో బిజెపి, ఆర్.ఎస్.ఎస్ ఒక చిత్రమైన ఎజెండాలే ముందుకు వచ్చాయి. ఈ దేశంలో వర్ణ వ్యవస్థ అనే చట్టానికి కుల వ్యవస్థకీ నారు పోసి, నీరు పెట్టి పోషించిన ఆ హిందూత్వ శక్తుల దృష్టిలో నేడు అంబేద్కర్ హఠాత్తుగా హిందూ జాతీయ వాది లేదా నేషనలిస్టు హిందూ అయిపోయాడు. అలా అని ఆర్.ఎస్.ఎస్ ప్రకటించింది. హిందూ సంస్కృతి పేరిట బహుళ జాతుల, బహు భాషల బహుళ మత ధర్మాలకు చెందిన ప్రజా బహుళ్యాన్ని బందించి శాసించాలని చూసే ఈ హిందుత్వ నినాదానికి పురుడు పోసిన శక్తులే ఇప్పుడు ఉమ్మడి సంస్కృతికి కర్త, కర్మ, క్రియగా వున్నా కష్ట జీవులను వెలివాడలకు పరిమితం చేసిన శక్తులు కూడా ఇవే. గాంధీని హత్య చేసిన గాడ్సేని బాహటంగా సమర్ధిస్తూ మోది పాలనలో "చలన చిత్రం" నిర్మించి గాడ్స్ విగ్రహాలు పెట్టాడు. అంటే వీరి హిందూత్వ మత రాజాకీయలు ఎలాంటివో అర్థం చేసుకోవాలి! విశ్వమానవ ధర్మంగా బౌద్దాన్ని స్వీకరించిన అంబేద్కర్ను ఇపుడు ఎందుకు హిందూ జాతీయ వాదిగా పేర్కొనవలసి వచ్చింది. దళిత, బడుగు, బలహీన వర్గాలను మరోసారి మోసగించడం కోసమే, తాను హిందువుగానే పుట్టాను. కాని హిందువుగా చావను అని చెప్పిన అంబేద్కర్ నా దళిత హక్కులను, నా సోదరుల హక్కులను మాత్రం ఏనాడు అనుభవించనివ్వలేదంటూ అంబేద్కర్ శరించిన సంగతిని హిందూత్వవాదులు మరచిపోయారా? ఆయన తాను 'భారతీయుడుని అనే చెప్పాడు గాని హిందువును అని ప్రకటించుకోలేదు. హిందూమతం పేరుతో దళిత, బహుజన వర్గాలు, మైనారిటీలు ఎంతటి వివక్షకు గురైనాయో సామాజిక ఆర్థిక, రాజకీయ వెలివేతలకు నిరంతరం గురౌతూ, బలవుతూ వచ్చాయో గుర్తించి ఉద్యమాల ద్వారా బహిర్గతం చేసిన వారు అంబేద్కర్. అందుకు నిదర్శనం నేటికి కూడా దళిత, ముస్లీం, బహుజనులపై దాడులు చేస్తూ చంపడమే బిజేపి పాలనవున్న రాష్ట్రాలలో ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, గుజరాత్లో దళిత, ముస్లీం, బడుగు వర్గాల ప్రజలపై నిత్యం దాడులు చేస్తూ చంపడం జరుగుతుంది. దీనితో పాటు ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు రక్షణకు రాజ్యాంగం కల్పించిన ఎస్సీ, ఎస్టీ అత్యాచారాలు నిరోధక చట్టాన్ని తీసి వేసే కుట్రలు జరుగుతున్నాయి. ఈ చట్టం దుర్వినియోగం జరుగుతుందనే నెపంతో రాజ్యంగ బద్దంగా పని చేయవల్సిన సుప్రీం కోర్టు న్యాయ మూర్తులు బ్రహ్మణీయ భావజాలంతో (మనువాదం) పని చేస్తూ తమ ఆదిపత్య కుల ఆహంకారాన్ని నిరూపించుకున్నారు. సుప్రీం తీర్పును వ్యతిరేకిస్తూ భారత్ బంద్ సందర్భంగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్లో బిజెపి ప్రభుత్వాలు 11 మందిని కాల్పుల్లో చంపడం, వందలాది మంది క్షతగాత్రులు కావడం జరిగింది. అంటే హిందూ ఫాసిజం ఎంత ప్రమాదకరంగా మారుతుందో అర్థం చేసుకోవాలి. ఇపుడు 80% ఎస్సీ, ఎస్టీ, బిసి లకు రాజ్యాంగ బద్దంగా 50% రిజర్వేషన్ అమలు చేయాలనివున్న నామ మాత్రంగానే వుంటున్నాయి. మిగతా 50 శాతం జనరల్ క్రింద 20% లేని ఆధిపత్య కులాలు 50% శాతాన్ని అనుభవిస్తునే అగ్రవర్ణ పేదల పేరిట మరో 10% శాతాన్ని పార్లమెంట్లో బిల్లుపాస్ చేసుకుని 60% శాతానికి పెంచుకోవడం. రిజర్వేషన్ పేరు లేకుండానే రిజర్వేషన్ అనుభవిస్తున్నది. ఆధిపత్య కులాలే అనేది నగ్నసత్యం. క్లాస్-1, క్లాస్-2 ఉద్యోగాలు, పార్లమెంట్, అసెంబ్లీలో ఎవరు ఎంత శాతం వున్నారో తెలుసుకుంటే అర్థం అవుతుంది. మన తెలుగు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్లో కారం చెడు చుండురు. నీరుకొండ, లక్ష్మీపేట దళితులపై దాడులు చేస్తూ, ఊచకోత చేస్తు చంపిన అగ్రవర్ణాలపై 30 సంవత్సరాలు గడిచినప్పటికి న్యాయం జరగని పరిస్థితి. అంబేద్కర్ విగ్రహం పెట్టిండ్లని గరిగపాడులో దళిత ప్రజలను గ్రామ బహిష్కరణ చేసిన సంఘటన, తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో రోజు రోజుకు దళితులపై దాడులు జరుగుతుంటే భాదితులకు న్యాయం చేయకపోగా నేరస్తులకే వంత పాడుతున్న ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి సందర్భంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాలు నిరోధక చట్టాన్ని సవరణలు చేయడమంటే అగ్రవర్ణాల (ఆధిపత్య) కులాలకు దాడులు చేస్తూ చంపే అధికారాన్ని పరోక్షకంగా ఇవ్వడమే అవుతుంది. ఈ దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తీసివేసి మళ్ళీ 'మనువాదాన్ని' అమలు చేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం దాని వెనుక వున్న ఆర్.ఎస్.ఎస్. విశ్వహిందూపరిషత్ బజరంగ దళ్ కుట్రలు చేస్తుండ్లు. వీరి కుట్రలను ఎదుర్కొవటానికి అంబేద్కర్ -పెరియార్ పోరాటాల స్ఫూర్తితో బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ముందుకు వచ్చి పోరాటాలు చేసినపుడే వీరి .కుట్రలను అడ్డుకోగలం. రాజ్యాంగాన్ని రక్షించుకోగలం!